www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 14 జులై 2023



మండల కో-ఆప్షన్ మెంబర్‌గా
మెహారూన్ ఏకగ్రీవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మండల కో-ఆప్షన్ మెంబెర్ ఎన్నికకు ఒకే ఒక నామినేషన్ దాఖలు కావడంతో ఎన్నికల నిబంధనల మేరకు మెహారూన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా పరిషత్ సిఈఒ ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. గురువారం చిత్తూరు ఎంపిడిఒ కార్యాయలంలో కోఆప్షన్ ఎన్నికల సరళిని పరిశీలించారు. అనంతరం మరగుదొడ్ల పరిశీలించి మరమత్మలకు మండల పరిషత్ నిధులు లేదా జడ్పీ నిధుల నుండి విడుదల చేయబడునని తెలిపారు.



ఎంపిడిఒ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జెడ్పి సీఈవో

అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్

నెలాఖరుకు 90 శాతం చిన్నారుల ఆధార్ నమోదు పూర్తి కావాలి : కలెక్టర్



ప్రభుత్వ సంక్షేమ పథకాలపై జిల్లా స్థాయి అధికార్లతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసి పూర్తిచేసి బిల్లులను సకాలంలో అప్లోడ్ చేసి ఎటువంటి జాప్యం లేకుండా వారికి చెల్లింపులు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లాకలెక్టర్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో వివిధ పథకాలు అమలుపై సమీక్ష నిర్వహించి క్షేత్ర స్థాయిలో ఆపథకాల అమలు గురించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓలు, తహసీల్దార్ ఇతర అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆదర్శ గ్రామాల కింద ఎంపికైన గ్రామాలలో 600 కు తగ్గకుండా పనులు నిర్వహించాలని అదేవిధంగా ఎంపికైన గ్రామాలలో పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని ఆయాగ్రామాల్లో జరుగుతున్న పనులను సంబంధించి పురోగతి చూడాలని అన్నారు. జిల్లాలో ఓడిఎఫ్ జియో ట్యాగింగ్‌ను వేగవంతంగా చేయాలన్నారు. జలజీవన్ మిషన్‌లో చేపడుతున్న పనులకు సంబంధించి ఆలస్యం లేకుండా పనులను పూర్తిచేసి సకాలంలో బిల్లులు అప్లోడ్ చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా ఈనెలాఖరు లోపల ప్లాంటేషన్ కార్యక్రమానికి సంబంధించి ఎంపిక చేసిన ప్రాంతాలలో గుంతలు కొట్టే కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. గహనిర్మాణ శాఖలో పనులను స్టేజీల వారీగా వేగవంతం చేయాలని ఎట్టి పరిస్థితులలోనూ ఇంకా గహ నిర్మాణం ప్రారంభించని గహాలు ఉండకూడదని ఇండ్ల నిర్మాణం ప్రారంభించక పోతే తగుచర్యలు తీసుకోవడంతో పాటు పట్టాలను రద్దు చేయడం జరుగుతుందని లబ్ధిదారులకు చెప్పి వెంటనే పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. అదేవిధంగా స్టేజీల వారీగా పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వేగవంతం చేయాలనన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివద్ధికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లాలోని 612 గ్రామపంచాయతీలకు సంబంధించి 20లక్షల రూపాయల చొప్పున అభివద్ధికి నిధులు ఇవ్వడం జరిగిందని వీటిని ఉపయోగించుకుని గ్రామానికి కావాల్సిన పనులను చేసుకోవాలనన్నారు. నిజంగా గ్రామాలకు ఇంకా ఏమైనా కావాల్సి ఉంటే ప్రతిపాదనలు పంపే కార్యక్రమాన్ని పరిశీలించాలని ఆవిధంగా ప్రతిపాదనలు పంపితే అనుమతులు వచ్చేలా చూడడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎంపీడీఓలతో అన్నారు. జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పాలఉత్పత్తిని పెంచేలా చూడాలని ఇంకా అవసరమైతే రుణాలు మంజూరు చేసే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. పిల్లల ఎదుగుదల కుటుంబానికి ప్రధానం కాబట్టి అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్ కార్యక్రమం చేపట్టాలని ఇందుకు సంబంధించి 100 రూపాయలు చేసే విత్తనాలను జిల్లా లోని మొత్తం 2420 అంగన్వాడీ కేంద్రాలకు ఇవ్వడం జరుగుతుందని దీనిని అంగన్ వాడీ కేంద్రం చుట్టూగాని, గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో కానీ పెంచి మంచి ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో పిల్లలకుసంబంధించి 78శాతం ఆధార్‌అందించడం జరిగిందని ఆగస్టు 15తేదీ నాటికి అత్యధికశాతం ఆధార్ అందించేలా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. సురక్ష పథకంలో కూడా ఆధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ఈపథకాన్ని కూడా ఉపయోగించి పిల్లలకు ఆధార్ సకాలంలో చేరేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి తులసి, డ్వామా పిడి గంగాభవాని, ఐసిడిఎస్ పిడి నాగశైలజ, ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి, పిఆర్‌ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ అధికారి ప్రభాకర్, డిసిఓ బ్రహ్మానంద రెడ్డి, డిపిఆర్సి షన్ముగం, డెయిరీ డెవలప్మెంట్ అధికారి, సహకార అధికారులు వనజ, అమూల్ ప్రతినిధి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బదిలీలు ఆపాలి

ప్రమోషన్స్ పొందిన ఉపాధ్యాయుల జీతభత్యాలు చెల్లించాలని డిఇఒ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ధర్నా



డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

అక్రమ బదిలీలు వెంటనే నిలుపుదల చేయాలి, బదిలీలు, ప్రమోషన్స్ పొందిన ఉపాధ్యాయుల జీతభత్యాలు చెల్లించాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నేతృత్వంలో ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించి జిల్లా విద్యాశాఖాధికారికి వినతి పత్రం అందించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో సుమారు 80వేల మంది దరఖాస్తు చేయగా అందులో 52,000 మందికి అర్హత పొందారని, అయితే రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలకు ముందు 200 సిఫారసు బదిలీలు ఈ సాధారణ బదిలీలు అనంతరం 500 సిఫారసు బదిలీలు చేయడం ద్వారా మొత్తం బదిలీల ప్రక్రియ అపహాస్యానికి గురి అయిందని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి జీవి రమణ తెలిపారు. వారు మాట్లాడుతూ బదిలీల్లో అన్యాయం జరిగిన వారికి ప్లేసులు కేటాయింపులో విపరీతమైన జాప్యం చేస్తున్న డీఈవోలు ప్రభుత్వ సిఫారసు బదిలీలకు మాత్రం వెంటనే పోస్టింగ్ ఇస్తూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని అన్నారు. అలాగే బదిలీల బాధితులకు జిల్లాలో చిట్టచివర ప్లేసులు కేటాయిస్తూ ప్రభుత్వ బదిలీలు పొందిన వారికి మాత్రం వారి కోరుకున్న ప్లేసులు బ్లాక్ చేసిన వాటిని సైతం ఓపెన్ చేసి కేటాయించడం విశేషమని అన్నారు. బదిలీలతో పాటు నిర్వహించి ప్రమోషన్ కోరుకున్న సీనియర్లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేసినా అధికారులు పెడచెవిన పెట్టారని, బదిలీల జాబితాలో ప్రమోషన్ పొందిన వారి పేర్లు చివరన చేర్చి సుదూర ప్రాంతాలకు కేటాయించారని ఈ విధంగా వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆయన విమర్శించారు. బదిలీల తర్వాతే ఏర్పడిన ఖాళీలు భర్తీ చేసేందుకు నిర్వహించిన ప్రమోషన్ కౌన్సిలింగ్లో మంచి ప్లేసులు జూనియర్లకే కేటాయించారని, ప్రమోషన్ కౌన్సిలింగ్లో నిర్వహించిన అధికారులు వైఖరి సీనియర్లకు అన్యాయం జరిగిందని విమర్శించారు. జిల్లా సహాఅధ్యక్షులు పిఆర్.మునిరత్నం, రెహానా బేగంలు మాట్లాడుతూ బదిలీలు జరిగి నెల రోజులు గడిచినా ఇంతవరకు ఉపాధ్యాయ క్యాడర్స్ స్ట్రెంగ్త్ నిర్ధారించలేదని, చేపట్టిన సర్దుబాటు ప్రక్రియలో 137 కంటే తక్కువ విద్యార్థులను 500 హైస్కూల్లో హెడ్మాస్టర్ పీఈటీ పోస్టులు తొలగించారని అప్డేట్ చేసిన సుమారు 1500 హైస్కూల్స్‌కు హెడ్మాస్టర్ కొత్తగా ఇచ్చారని ప్లస్ టు హైస్కూళ్ళలో 1746 మంది పిజి టీచర్లు నియమించారని వీరు ఎవరికీ కూడా ఇంతవరకు జీతాలు సమస్య క్లియర్ కాలేదని వెంటనే సమస్య పరిష్కరించాలన్నారు. మాట్లాడుతూ కొత్తగా నియమించిన ఎంఈఓ 2 లకు డ్రాయింగ్ పవర్ ఇవ్వకపోవడం పక్క మండలాల ఎంఈఓలకు ఎంఈఓ 2లకు ఎఫ్ఏసి ఇవ్వకపోవడం ఈ కారణాల వల్ల 50,000మంది ఉపాధ్యాయులకు జూన్ నెల జీతభత్యాలు ఇంతవరకు చెల్లింపు కాలేదని వెంటనే చర్యలు తీసుకుని విద్యాశాఖ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలన్నారు. జిల్లా కార్యదర్శులు రెడ్డెప్ప నాయుడు, ఎన్.మనిగండన్, ఎస్‌పి.బాషా, కత్తిశేఖర్, వెంకటేశ్వర్‌రెడ్డి యాదవ్, వంశీ కష్ణ, నాగరాజు, భానుప్రకాష్, రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

నిత్యావసర ధరల నియత్రణకు చర్యలు : జేసీ



నిత్యావసర వస్తువుల ధరల నియత్రణపై మాట్లాడుతున్న జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బియ్యం, పప్పుధాన్యాల ధరల నియంత్రణపై చర్యలు చేపడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులతో బియ్యం, పప్పు ధాన్యాల హెూల్సేల్ డీలర్ల, మార్కెటింగ్ అధికారులతో జెసి సమావేశమై ధరల నియంత్రణపై చర్చించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లాలో బియ్యం, పప్పు ధాన్యాల ధరల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఈ విషయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసే రైతు బజార్లలో ధరల నియంత్రణలో భాగంగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డిఎస్ఓ శంకరన్, డిఎం మోహన్ మార్కెటింగ్‌శాఖ అధికారులు హెూల్సేల్ డీలర్లు పాల్గొన్నారు.

పారదర్శకంగా యూజర్ ఛార్జీల వసూలు



యూజర్ ఛార్జీలు పరిశీలిస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న యూజర్ చార్జీల వసూళ్లు పారదర్శకంగా జరగాలని కమిషనర్ డాక్టర్ జె.అరుణ స్పష్టం చేశారు. యూజర్ ఛార్జీల వసూలు, రసీదుల జారీ, బ్యాంకులో జమచేసే అంశాలపై ఫిర్యాదులు రావడంతో కమిషనర్ గురువారం ఉదయం నగరంలోని 32వ వార్డులో క్షేత్రస్థాయిలో ఇంటింటి తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా కమిషనర్ వార్డు పరిధిలో పలు గహస్తులతో నేరుగా మాట్లాడారు. యూసర్ చార్జీలు ఎంత వసూలు చేస్తున్నారు? మీకు రసీదులు ఇస్తున్నారా? ఎప్పుడు ఇస్తున్నారు అనే అంశాలను ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో తనిఖీ కోసం 24 మంది అధికారుల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలన చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు... "క్లీన్ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమంలో భాగంగా యూసర్ చార్జీలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. వసూలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, చార్జీలు చెల్లించిన గహస్తులు, దుకాణాదారులు ఇందుకు సంబంధించిన రసీదులను కచ్చితంగా పొందాలన్నారు. వసూళ్లను ఏరోజు కారోజు బ్యాంకుల్లో జమ చేసి నగరపాలక కార్యాలయంలో నమోదు చేయాలని పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులను ఆదేశించారు. యూజర్ చార్జీల విషయంలో అక్రమాల జరిగితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పూర్ణచంద్రరావు, ఎంహెచ్వో డా.లోకేష్, ఏసీపీ రామకష్ణుడు, ఆర్వో వర్మ, ఆర్ఐలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఐటీఐ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐలలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ఈనెల 11 నుండీ 31వ తేది వరకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఐటిఐలో ప్రవేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ఎస్సీ, ఎస్టీ జిల్లా స్థాయి సమావేశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎస్సీ, ఎస్టీ నిరోధక చట్టంపై జిల్లాస్థాయి మానటరింగ్ కమిటి సమావేశం శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో సాంఘీక సంక్షేమశాఖ అధికారిణి రాజ్యలక్ష్మి తెలిపారు. ఛైర్మెన్ కలెక్టర్ నృత్వంలో నిర్వహించే ఈ సమావేశానికి పర్యవేక్షణ కమిటి సభ్యులు హాజరు కావాలని కోరారు.

బాధ్యతాయుతంగా ఫీవర్ సర్వే



ఫీవర్ సర్వే పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అందరూ బాధ్యతాయుతంగా పనిచేసి రానున్న వర్షాకాలం, చలికాలంలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన చర్యలు గురించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో జడ్పీ సీఈఓ వైద్యఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమావేశమై వర్షాకాలం, చలికాలంలో వచ్చే వ్యాధుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫీవర్ సర్వే పగడ్బందీగా నిర్వహించి వారికి సంబంధించిన వివరాలను పైఅధికారులకు తెలిపి ఎటువంటి వ్యాధులు ఉన్నసకాలంలో చర్యలు తీసుకుంటే తీవ్రమైన ప్రమాదాలు రాకుండా చూడవచ్చు అన్నారు. వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో జరుపుతున్న ఈసర్వేని బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది గ్రామీణప్రాంతాలలో పంచాయతీ సిబ్బంది దోమలు వ్యాప్తి చెందకుండా చేయాల్సిన చర్యలు గురించి ఇంకా అవగాహన కల్పించాల్సి ఉంటే వారికి అవగాహన కల్పించి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే ఈ సర్వేకి సంబంధించిన వివరాలను పై అధికారులు కూడా చూడాలని వారు ఇచ్చే సూచనలను అందరూ అధికారులు పరిశీలించి పాటిస్తే బాగుంటుందనన్నారు. మున్సిపల్ ప్రాంతాలు, పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులకు ఉపయోగించే వాహనాల పనితీరును మెరుగు పరుచుకోవాలని, వాటిపై నివేదిక ఇవ్వాలనన్నారు. ఫ్రైడే డ్రైడేగా నిర్వహించడం జరుగుతూవస్తోందని ఈ కార్యక్రమం మున్సిపల్ పంచాయతీ, వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పరిశీలించాలన్నారు. పాఠశాలలలో ఎటువంటి ఇబ్బంది విద్యార్థులకు రాకూడదని వారికి తగుపరీక్షలు నిర్వహించాలనన్నారు. అన్ని పరీక్షలకు సంబంధించి యంత్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పెట్టడానికి అయ్యే ఖర్చు వివరాలను ప్రభుత్వానికి పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఫీవర్ సర్వే, డెంగీ వ్యాధుల నివారణకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిని ప్రభావతి, జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి వెంకట ప్రసాద్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు నగర కమిషనర్ అరుణ, డాక్టర్ రవి రాజు, డాక్టర్ శిరీష, డాక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.

నేడు చంద్రయాన్-3 ప్రయోగం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రుని చెంతకు చేరుకుని, చంద్రునిపైనా భారత జాతీయ జండాను నిలిపి ప్రపంచ దేశాలకు దీటుగా నిలవడం కోసం సర్వం సిద్ధం చేసింది. శుక్రవారం జరిగే చంద్రయాన్-3 ప్రయోగంతో సరికొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టబోతుంది. తిరుపతిజిల్లా లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి శుక్రవారం మధ్యాహ్నం 2.35 నిమిషాలకు ఇస్రో ఎల్వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3 ప్రయోగాన్ని చేపట్టనుంది. ఈ ప్రయోగానికి సంబందించిన కౌంట్ డౌన్ గురువారం మధ్యాహ్నం 1.05 గంటకు ప్రారంభించింది. 25 గంటల 30 నిమిషాల పాటు ఈ కౌంట్ డౌన్ కొనసాగిన అనంతరం ప్రయోగం జరుగుతుంది. ఇప్పటికే ప్రయోగ విజయం కోసం ఇస్రో చైర్మన్ సోమనాథ్ నేతత్వంలో శాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. ప్రపంచ దేశాల అంతరిక్ష పరిశోధన సంస్థలు ఇస్రో వైపు చూస్తుంటే ఇస్రో మాత్రం చంద్రుని చెంతకు చేరడమే లక్షంగా పెట్టుకుని పనిచేస్తుంది. చంద్రయాన్ -1, చంద్రయాన్-2 ప్రయోగాల ద్వారా చంద్రుని పైన నీటి జాడలను ఇస్రో స్పష్టంగా గుర్తించింది. ఇదే స్ఫూర్తితో ఇంకా చంద్రునిపై దాగి ఉన్న రహస్యాలను ఛేదించడానికి సరికొత్త సాంకేతిక పరికరాలను అమర్చిన చంద్రయాన్-3 ని సిద్ధం చేసి ఇస్రో చంద్రుని పైకి పంపుతుంది. కౌంట్ డౌన్ సమయం కొనసాగుతున్న నేపథ్యంలో రాకెట్ ప్రయాణానికి కావలసిన ద్రవ ఇంధనాలను, గ్యాస్ ను రాకెట్ లో నింపే ప్రక్రియను నిర్వహిస్తున్నారు. రాకెట్ ప్రయోగం జరిగిన తరువాత 16 నిమిషాలకు చంద్రయాన్-3 రాకెట్ చివరి భాగంలోని క్రయోజనిక్ నుండి విడిపోయి అంతరిక్షంలో ప్రయాణాన్ని కొనసాగిస్తుంది. ఇలాగే 41 రోజుల పాటు చంద్రయాన్-3 ప్రయాణిస్తూనే ఉంటుంది. అంటే ఆగస్టు 23వ తేదీ తరువాత చంద్రయాన్-3 చంద్రుని పైన ల్యాండ్ అవుతుంది.

చంద్రునికి వెనకే మన పరిశోధనలు...

భూమికి కనిపించే చంద్రుడు ఒక వైపు మాత్రమే. మనకు కనిపించని చంద్రుని వెనక వైపు చంద్రయాన్-3 పరిశోధనలు జరగబోతున్నాయి. ఇప్పటి వరకు ప్రపంచదేశాలలో ఎవ్వరూ చేయని సాహసం మన ఇస్రో చేయబోతుంది. ఒక భారతీయునిగా మనము ఈ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటాం. ఇస్రో కు ఆల్ ది బెస్ట్ చెబుతాం.

చెంగాలమ్మ సేవలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరిని ఇస్రో చైర్మన్ సోమనాథ్ గురువారం ఉదయం దర్శించి పూజలు చేశారు. శ్రీహరికోట నుండి శుక్రవారం జరిగే చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ సోమనాథ్ అమ్మణ్ణికి పూజలు చేశారు. ఆయనకు ఆలయం వద్ద ఈవో ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి స్వాగతం పలికారు. పూజల అనంతరం సోమనాథ్ ప్రెస్ తో మాట్లాడుతూ చంద్రయాన్ -3 ప్రయోగం శుక్రవారం మధ్యాహ్నం నిర్ణయించిన సమయం 2.35 గంటలకు జరుగుతుందని, రాకెట్ ద్వారా చంద్రయాన్ ఎల్వీఎం 3 ప్రయోగం జరుగుతుందని, ప్రయోగం అనంతరం 40రోజులు చంద్రయాన్-3 ప్రయాణం చేస్తుందని, ఆగస్టు 23 తరువాత చంద్రయాన్ -3 చంద్రుని పైకి దిగుతుందని ఆయన తెలియజేసారు.

వెంకన్న పాదాల చెంత చంద్రయాన్-3 నమూనా

తిరుమల : తిరుమల శ్రీవారిని ఇస్రో శాస్త్రవేత్తల బందం దర్శించుకుంది. గురువారం ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో ఇస్రో శాస్త్రవేత్తల బందం స్వామి వారి సేవలో పాల్గొన్నారు.ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రయాన్ 3 సూక్ష్మ నమూనాతో తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. రేపు మధ్యాహ్నం 2.35 గంటలకు శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి నింగిలోకి దూసుకెళ్లనుంది.ఇస్రో చీఫ్ ఎస్. సోమనాథ్ శ్రీవారి ఆశీస్సులు తీసుకున్నారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి



విద్యుత్ షాక్‌తో మృతిచెందిన భరత్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విద్యుత్‌షాక్‌తో విధి నిర్వహణలో ఉన్న కార్మికులు ఫ్యాక్టరీ ఆవరణంలోనే మృతిచెందిన సంఘటన చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని బెంగుళూరు- తిరుపతి జాతీయ రహదారి చెర్లోపల్లి బైపాస్ వద్ద ఉన్న హయత్ మామిడిగుజ్జు పరిశ్రమలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల మేరకు.. ఐరాల మండలం చింత గుబ్బలపల్లికి చెందిన భరత్ (24) హయత్ జ్యూస్ ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి ఫ్యాక్టరీ ఆవరణంలోని ట్రాన్స్‌ఫార్మర్ మరమత్మకు గురికావడంతో భరత్‌తో పాటు కొందరు యువకులు విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ వద్దకు వెళ్లి పరిశీలించారు. భరత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎడమ చెత్తో ముట్టుకోవడంతో విద్యుత్ షాకుకు గురై రాత్రి 11గంటల సమయంలో అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే సమీపంలోని కార్మికులు విద్యుత్‌షాకు గురైన భరత్‌ను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే భరత్ మృతి చెందిన్నట్లు వైద్యులు ధవీకరించారు. భరత్‌కు వివాహం కాలేదు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రూ.25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

విద్యుత్ షాక్‌తో మతి చెందిన భరత్ కార్మిక కుటుంబానికి రూ.25 లక్షలు చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఫ్యాక్టరీలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, చిత్తూరు పరిసర ప్రాంతాల్లో జ్యూస్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు బిజీబిజీగా ఉంటూ కార్మికులపై పనిఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న లేబర్ అధికారులు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం అనుమానాలకు దారితీస్తుంది. ఈఎస్ఐ పీఎఫ్ లాంటి సంక్షేమ పథకాలు ఏవి కూడా కార్మికులకు వర్తించడం లేదు. పారిశ్రామిక చట్టప్రకారం ఎలాంటి హక్కులు కార్మికులకు ఇవ్వడం లేదు. ఇలాంటి యాజమాన్యాలపై ఇప్పటికైనా జిల్లా అధికారుల స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పలమనేరులో ఆర్టీసీ హోంగార్డు దాష్టీకం



చాంద్‌బాషా సబిహా పెళ్లి పాటో (ఫైల్)

ప్రజాశక్తి- పలమనేరు: ఇద్దరు ఆడపిల్లలు పుట్టారనే కారణంతో ఓ హోంగార్డు తన భార్యను తీవ్రంగా కొట్టి నెల రోజులుగా బాత్‌రూమ్‌లో పెట్టి తాళం వేసి కనీసం తాగడానికి నీరు కూడా హింసించిన సంఘటన పలమనేరులో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. పలమనేరు పట్టణంలోని ఆర్టీసీ డిపోలో హోంగార్డుగా పనిచేస్తున్న ఎస్‌ఎం.చాంద్ బాషాకు 2017లో సబిహా(25)తో వివాహం జరిగింది. వివాహమైన ఐదు నెలల నుంచే చాన్‌బాషా సబిహాను తీవ్రంగా కొట్టడం ప్రారంభించారు. భర్త వేధింపులు భరించలేక పలుమార్లు పుట్టింటికి వెళ్లిన సబిహాను పెద్దల సమక్షంలో నచ్చచెప్పి మూడుసార్లు మళ్లీ కాపురానికి పంపారు. వీరికి ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. పెద్దపాపకు రెండు సంవత్సరాలు, రెండో పాపకు ఏడాది వయస్సు. దీంతో కొడుకు పుట్టలేదనే కారణంతో తరచూ చాంద్ బాషా భార్యను కొడుతూనే ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు సర్దిచెప్పి కాపురానికి పంపారు. అయితే నెల రోజుల క్రితం చాంద్‌బాషా సబీషాను తాము కాపురముంటున్న ఇంటి మిద్దెపై ఉన్న ఓ గదిలోని బాత్‌రూమ్‌లో బంధించి తాళం వేశాడు. కనీసం ఆమెకు తాగడాని నీరు, తిండి కూడా లేకుండా తీవ్రంగా కొట్టేవాడు. అయితే నెల రోజులుగా తమ బిడ్డ మాట్లాడకపోవడంతో సబీహా తల్లిదండ్రులు అనుమానంతో చుట్టుపక్కల వారిని విచారించారు. దీంతో అసలు విషయం వెలుగుచూసింది. దీంతో వారు పోలీసులను ఆశ్రయించి తమ బిడ్డకు విముక్తి కల్పించాలని కోరారు. ఎస్ఐ సుబ్బారెడ్డి సదరు హోంగార్డుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హోంగార్డును విధుల నుంచి తొలగించాలి : ఐద్వా


పలమనేరులో పట్టణంలోని రంగాపురంలో ఆడపిల్ల పుట్టిందని భార్యను చిత్రహింసలకు గురిచేసిన హోంగార్డును వెంటనే విధుల నుంచి తొలగించాలని ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి డిమాండ్ చేశారు. నెల రోజులపాటు బాత్‌రూమ్‌లో భార్యను బంధించి హింసించిన ఈ ఘటన సభ్యసమాజాం తలదించుకునేలా ఉందన్నారు. అతని నుంచి సబిహాకు ఆమె పిల్లలకు రక్షణ కల్పించాలని, హోంగార్డుపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల వితరణ



ప్రజాశక్తి- సోమల: సోమల మండలం ఆవులపల్లె గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆదే గ్రామానికి చెందిన శేషం లక్ష్మమ్మ 200 నోటు పుస్తకాలను విద్యార్థులకు వితరణగా అందజేశారు. ఈసందర్భంగా దాత మాట్లాడుతూ ప్రతి ఏడాది విద్యార్థులకు తన వంతు సహాయంగా పుస్తకాలు ఇతర విద్యాసామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆమె విద్యార్థులను దీవించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యశోదమ్మ, పంచాయతీ కార్యదర్శి మణికుమార్, సచివాలయ సిబ్బంది సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు కార్డుల పంపిణీ



ప్రజాశక్తి- సోమల: తమ్మినాయునిపల్లి పంచాయతీలోని పలువురు కౌలు రైతులకు పుంగనూరు వ్యవసాయ సహాయ సంచాలకులు శివకుమార్ ఆధ్వర్యంలో సిసిఆర్‌సి కార్డులను బుధవారం పంపిణీ చేశారు. రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కార్డుల పంపిణీ సందర్భంగా ఏడిఏ శివకుమార్ మాట్లాడుతూ పంటనష్టం జరిగినప్పుడు పట్టా కలిగిన రైతులతో పాటు కౌలుకు వ్యవసాయం చేసే రైతులకు కూడా పంటనష్టం ఇతర పథకాలు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి కౌలు రైతులను గుర్తించి వారికి కార్డులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి నీరజ, సచివాలయ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేత



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2022 సంవత్సరం చెందిన ఎన్‌సిసి విద్యార్థులు 24మంది సెలెక్ట్ కాక అందులో 21మంది పరీక్షలు రాసి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు స్కూల్ ఏఎన్ఓ కే.యుగంధర్ అధ్యక్షతన ఎన్‌సిసి విద్యార్థులకు ఆంధ్ర బెటాలియన్ చిత్తూరు వారి ఆర్మీ విభాగానికి చెందిన సంజయ్ శుక్లా, గోపాల్‌సింగ్ వీరు బుధవారం పాఠశాలలోని విద్యార్థులను పరిశీలించిన అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.విశ్వనాథయ్య చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందజేశారు.

కామన్ సివిల్ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలి




ప్రజాశక్తి- బంగారుపాళ్యం: కామన్ సివిల్స్ చట్టాన్ని రద్దు చేయాలని ముస్లిం జేఏసీ సభ్యులు ఫిరోజ్ అహ్మద్ అన్నారు. గురువారం పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మిత్రులకు పార్లమెంట్లో కావన్ సివిల్ కోర్ట్ చట్టాన్ని రద్దు చేయాలని, ఈ చట్టం వలన ముస్లింలకు అన్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పార్లమెంట్‌లో చట్టం అమలు చేయకుండా రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందించి చట్టం రద్దు కోసం సిఫార్సులు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో జేఏసీ సభ్యులు షంషీర్, హిద్దు సర్దార్, జిలాని భాష రఫీ బొబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా ఆలయ నిర్మాణం



ప్రజాశక్తి- నగరి: నేత్రప్రదాత, గ్రామదేవత దేశమ్మ దేవాలయాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. గురువారం ఆలయ నిర్మాణంలో భాగంగా నిర్వహించిన ద్వారబంధన ఏర్పాటు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఆమెను ఆలయమర్యాదలతో ఆహ్వానించారు. ఆలయంలో శాస్త్రోక్తంగా నిర్వహించిన హెూమపూజల్లో పాల్గొన్న ఆమె ద్వారబంధనమునకు సిద్ధంచేసిన రాతిస్తంభాలకు పసుపుకుంకుమలు రాసి పూజలు చేసిన అనంతరం క్రేన్ సాయంతో ద్వారబందనమును తీసుకురాగా వాటిని నిర్ణయించిన ప్రాంతంలో అమర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామదేవత దేశమ్మ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మించడం ఆమె తనకు ఇచ్చిన అనుగ్రహం అన్నారు. ఆలయ పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి సాయంతో రూ.1.20కోట్లు మంజూరు చేయించగలిగానన్నారు. త్వరలో అంగరంగవైభవంగా అమ్మవారి ఆలయ నిర్మాణం పూర్తవుతుందన్నారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో మంత్రిని ఆశీర్వదించారు.

వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి



ప్రజాశక్తి- కార్వేటినగరం: వాణిజ్య పంటల్లో లాభసాటిగా ఉన్న పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని మండల వ్యవసాయ అధికారిణి హేమలత అన్నారు. గురువారం కత్తెరపల్లి, అమ్మపల్లిలోని రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ రైతులు సాధారణ పంటలు కన్నా లాభసాటిగా ఉండే వాణిజ్య పంటలపై అవగాహన కల్పించి మంచి దిగుబడిని పొందే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా ఆర్బీకేల్లో ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న ఎరువులు. విత్తనాలను కార్యాలయం డ్యాష్ బోర్డులో వివరాలను పొందుపరచాలన్నారు. వారానికోసారి రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పంటల సాగుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. పంటలో చీడపీడల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆమె వెంట రైతుభరోసా సిబ్బంది ఉన్నారు.

గడప గడపకు' ఎమ్మెల్యే కార్యక్రమంలో వెంకటే గౌడ



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలం పరిధిలోని పెద్దవెలగటూరు గ్రామ సచివాలయ పరిధిలోని సంపల్లె, పెద్దవెలగటూరు గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్.వెంకట్ గౌడ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ఎంపిపీ ఎన్.రెడ్డప్ప, జడ్పిటీసీ సుస్మాకీర్తి, మండల కన్వీనర్ బాగారెడ్డి, ఎంపిపీ బాబు, వైస్‌సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపిటీసీ మోహన్‌రెడ్డి, సంఘం అధ్యక్షులు హరి తమ్మిరెడ్డి, రాజారెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపిటీసీ మోహన్‌రెడ్డి, మండల సోషియల్ మీడియా కన్వీనర్ బాలాజీ, శంకర్‌రెడ్డి, యర్రబెల్లి శ్రీనివాసులు, సచివాలయం కన్వీనర్లు, సర్పంచులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రోజూ పండుగే



ప్రజాశక్తి-నగరి : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వసేవలు ప్రజలకు ఇంటి వద్దే ఉచితంగా అందుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, యువజనసర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. గురువారం మండంలోని ఓజీకుప్పం సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపుకు ఆమె ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. జగనన్న సురక్షలో నమోదు చేసుకొన్న 651 సర్టిఫికేట్లు ఆమె అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటా ఇబ్బందులు, కష్టాలు లేకుండా నేడు 318 మందికి ఆదాయ సర్టిఫికేట్లు, 315 మందికి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికేట్లు, 10 మందికి ఆదార్ మొబైల్ లింకింగ్, 5 మందికి బర్త్ సర్టిఫికేట్లు, ఇద్దరికి ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేటు, ఒకరికి హౌస్‌హెూల్డ్ విభజన జరిగిందంటే అందుకు జగనన్న ప్రవేశపెట్టి సురక్ష పథకమే కారణమన్నారు. 11 రకాల సర్టిఫికేట్లు అందించడంతో పాటు పథకాలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. సచివాలయపరిధిలోని గ్రామాల్లో సంక్షేమం, అభివద్ధికి రూ.12.50 కోట్లు ప్రభుత్వం వెచ్చించిందన్నారు. ఇదిగాక ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్ అంటూ ప్రజలకు లబ్ది చేకూరిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం త్వరలో గ్రామంలో నిర్వహిస్తామని ఇక్కడ తన దష్టికి వచ్చిన సమస్యలను గడపగడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా నెరవేరుస్తామన్నారు. ఇవేమీ తెలియని టీడీపీ నాయకులు ఏం అభివద్ధి జరిగిందని వాగుతున్నారని వారికి ప్రజలే సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెటర్నరీ ఏడీ వాసు, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో లీలామాధవి, ఎంపిపి భార్గవి, వైస్ఎంపీపీ కన్నియప్ప, సర్పంచ్ మోహన్, సచివాలయ కన్వీనర్ హరి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సోమల: సోమల మండలంలోని నెల్లిమంద పంచాయతీలోని ఎగువపల్లి, తెట్టుపల్లి గ్రామంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్లు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణపై ఇంటింటి సర్వేని నిర్వహించారు. గ్రామంలోని ప్రతిఇంటికి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది వెళ్లి ప్రభుత్వం ఉచితంగా అందజేయనున్న 11రకాల ధ్రువపత్రాల అవసరం కోసం కావాల్సిన ధ్రువపత్రాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకుని యాప్‌లో నమోదు చేసుకున్నారు. నవాబుపేట, గొల్లపల్లి గ్రామాలలో కూడా సర్వే నిర్వహించారు. ఈనెల 27వ తేదీ నెల్లిమంద పంచాయతీలో నిర్వహించనున్న జగనన్న సురక్ష గ్రామసభ కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను పంపిణీ చేసేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి రమణ, సచివాలయ సిబ్బంది సుకన్య, తేజ, రాజేష్, రామచంద్ర, నీరజ, మౌనిక, వాలంటీర్లు చంద్ర ప్రకాష్‌రెడ్డి, సుజాత, యువరాణి తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: ప్రజల శ్రేయస్సు కోసమే జగనన్న సురక్ష పత్రాలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని మోర్దానపల్లి సర్పంచ్ మీనా మనోజ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మోర్దానపల్లి సచివాలయం పరిధిలో ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా జరగని విధంగా ప్రతిఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం చూపించే దిశగా చేస్తున్నా మరో వినూత్నంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరాజ్ పిఓపిఆర్డి హరి ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని గొల్లచిమనిపల్లి, గంగినాయని పల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించిన అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందరి వారికి ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డమ్మ కృష్ణమూర్తి, ఎంపిపి ఎం.రెడ్డప్ప, గంగినాయనిపల్లి సర్పంచ్ రేణుక శంకర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు గొల్లచీమనిపల్లి సర్పంచ్ ఝాన్సీ నాగభూషణం రెడ్డి, ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ, తహశీల్దార్ కుమార్‌స్వామి, తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే వైసీపీ ప్రభుత్వ ధ్యేయమని వైసీపీ మండల అధ్యక్షుడు బాబురెడ్డి, జెడ్పిటిసి నితిన్‌రెడ్డి ,ఎంపీపీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఉనిసిగాని పల్లి పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ధ్రువీకరణ పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సర్పంచ్ నేత్రవతి నాగిరెడ్డి, తహసిల్దార్ మురళి, ఎంపీడీవో రాధాకష్ణ, రెస్కో డైరెక్టర్ నాగిరెడ్డి, ఎంపిటిసి సులోచన గుర్రప్ప, మంజునాథ్, ఎమ్మెల్సీ పిఏ మురుగేష్ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌కు పాలాభిషేకం



ప్రజాశక్తి- గుడిపల్లి: మండల జనసేన నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో గురువారం మండల బస్టాండ్ ఆవరణలో జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌కు పాలభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం నాడు కొంతమంది వాలంటీర్లు ఆయన దిష్టిబొమ్మను కాల్చడం చేయడంతో మండల పరిదిలో పూర్తిగా అవగాహన లేకుండా కొంతమంది వాలంటీర్స్ అని చెప్పుకొనే వైసీపీ మద్దతుదారులు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను ఎక్కడైతే దగ్ధం చేసారో అక్కడే జనసేన పార్టీ తరఫున నాయకులు పెద్దఎత్తున తరలి వచ్చి పవన్ కళ్యాణ్‌కి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అమీర్, వైస్ ప్రెసిడెంట్ గణేష్, జనసైనికులు నరేష్, రాజేష్, హంసగిరి, పలని బాబు పాల్గొన్నారు.

కంటి అద్దాలు వితరణ




ప్రజాశక్తి- యాదమరి: మోర్దానపల్లి సచివాలయం పరిధిలో 16మందికి కంటి అద్దాలను సర్పంచ్ మీనా మనోజ్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు. గతనెలలో కళ్లకు శస్త్రచికిత్స చేసుకొని ఆర్థిక స్తోమత లేకుండా కళ్లద్దాలు తీసుకోలేని వారికి సర్పంచ్ మీనా తన సొంత నిధులతో 16 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరాజ్, ఈవోపీఆర్డి హరిప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజులు తగ్గించడం సమంజసం కాదు

ప్రజాశక్తి- చిత్తూరు టౌన్: డిగ్రీ కళాశాల ఫీజులు తగ్గించడం సమంజసం కాదని ప్రైవేటు ఆన్‌ఎయిడెడ్ డిగ్రీ కళాశాల అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సురేంద్రరెడ్డి, ఉపాధ్యక్షులు లోకేష్ మాట్లాడుతూ ఏపీహెచ్‌సి ఆర్ఎంసి కమిటీ డిగ్రీ కళాశాలలో 12 వేల రూపాయలు సంవత్సరం ఫీజు నిర్ణయించిందన్నారు. ఈ ఫీజులతో కళాశాల నడపడం కష్టతరంగా మారుతోందని, దీంతో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించ లేకపోతున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం వ్యయం పెరిగిపోతుందని ఇలా తగ్గించుకుంటూపోతే కళాశాలలో మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అంతేకాకుండా ప్రాసెసింగ్ ఫీజు సకాలంలో చెల్లించలేదని రూ.75వేల నుండి లక్షల్లో వసూలు చేసి కళాశాల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 14వ తేదీన డిగ్రీ కళాశాల బంద్ చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరెడ్డి, అజయ్, దాము, జగన్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను వేగవంతం చేయండి



ప్రజాశక్తి- కార్వేటినగరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు- నేడు పనులను వేగవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని టీకేఎం పేట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. ఎంఈవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని మనబడి నాడు- నేడు పథకం ద్వారా పాఠశాలల భవన నిర్మాణాతో పాటు మౌళిక వసతులక కల్పించడం జరుగుతుందని తెలిపారు.

అర్హత ప్రమాణాలతో సంక్షేమ ఫలాలు



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: అర్హత ప్రమాణాలతో సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బంగారుపాళ్యం- 1 పరిధిలోని గహాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలకు కొన్ని అర్హత నిమనిబంధనలు ఉన్నాయని వాటిలో అర్హత గల వారికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పాలఎకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సర్పంచ్ ఉమాదేవి, వైస్‌సర్పంచ్ కామరాజు, తహశీల్దార్ బెన్‌రాజ్ పాల్గొన్నారు.

మతఘర్షణలు ఆపకుంటే

బీజేపీ కార్యాలయాలను ముట్టడిస్తాం



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మతం పేరుతో ఘర్షణలు దాడలకు పాల్పడితే జిల్లా బిజెపి కార్యాలయాలను ముట్టడిస్తామని క్రిస్టియన్ మతపెద్దలు హెచ్చరించారు. మణిపూర్ ఇతర రాష్ట్రాల్లో దేశ వ్యాప్తంగా క్రిష్టియన్లపై చోటు చేసుకుంటున్న దాడులను నిరసిస్తూ గురువారం క్రైస్తవ సంఘాల నేతృత్వంలో స్థానిక గంగినేని చెరువు నుండీ జిల్లా కలెక్టరేట్ వరకు క్రైస్తవులు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా క్రిస్టియన్, ముస్లిం మైనార్టీలపై ఆంక్షలు పెడుతూ దాడులకు పాల్పడుతోందని క్రైస్తవ మతపెద్దలు కేంద్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ ప్రెసిడెంట్ జాన్ మాస్కో, తమిళనాడు ఎన్సీబీ నేషనల్ ప్రెసిడెంట్ కే జాషువా మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని అక్కడ రెండు వేల సంఘాలను కూల్చివేయడం 250 మందిని చంపడం 300 మంది చర్చి పాస్టర్లను కిడ్నాప్ చేయడం చాలా దారుణం అన్నారు. తక్షణమే దాడులను అరికట్టాలని లేకపోతే పంజాబ్లో రైతులు ఏకమై ఢిల్లీ ముట్టడి చేసినట్టుగా ప్రాణాలను తెగిస్తామన్నారు. మణిపూర్ అరాచకాన్ని అరికట్టమని లేకపోతే పార్లమెంటు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ప్రతిజిల్లాలో ఉన్న బిజెపి ఆఫీసులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఆంధ్రసెక్రెటరీ నవీన్, మైనారిటీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ మైకిల్‌రాజ్, జనరల్ సెక్రెటరీ రమేష్ ప్రసాద్, నవీన్ కుమార్, డిస్టిక్ చర్చి పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు రవికుమార్, రాబర్ట్, ధనరాజ్ పాల్గొన్నారు.

అర్చకుల కల నెరవేరింది

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆంధ్ర రాష్ట్రంలో దశాబ్దలకల నెరవేరిందని రాష్ట్ర బ్రాహ్మణ సేవాసంఘ సమైక్య ఉపాధ్యక్షులు కష్ణమూర్తి శాస్త్రి తెలిపారు. గురువారం చిత్తూరులో ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అర్చకుల మదిలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. అర్చకులకు వంశపారంపర్య హక్కులు, జీతాల పెంపు వయోపరిమితి పెంపు వంటి అంశాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ క్యాబినెట్‌లో తీర్మానం చేసిన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్



ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 50పడకల నుండి 100 పడకుల స్థాయి పెంచడంతో పేదప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే కాకుండా శస్త్రచికిత్సలు కూడా జరుగుతాయని ప్రభుత్వాసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ చరణ్‌కుమార్ అన్నారు. పుంగనూరు కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ నుండి ఏరియా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కావడంతో (వంద పడకలు) మంత్రిమండలి నిర్ణయం మేరకు గురువారం సీఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రపటాలకు ఆసుపత్రి ఆవరణంలో పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా చరణ్‌కుమార్ మాట్లాడుతూ పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకల నుండి 100 పడకలకు స్థాయి పెంచుతూ మంత్రిమండలి నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. వంద పడకల ఆసుపత్రిలో 20 మందికి పైగా డాక్టర్లు వంద మందికిపైగా వైద్యసిబ్బందితో పాటు ఆధ్యాత్మిక వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. పరిసర మండల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. దీంతో అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు. సమీప మండల ప్రాంతాల ప్రజలకు నయా పైసా ఖర్చు లేకుండా వైద్యసేవలు అందుతాయన్నారు. వంద పడకల ఆసుపత్రితో పేదలకు 24 గంటలు వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నారు అన్ని శస్త్రచికిత్సలు చేయనున్నారని తెలిపారు. ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్, ఐసియు కూడా ఏర్పాటు అవుతుందన్నారు. ఆసుపత్రి అభివద్ధి కమిటీ సభ్యులు జానకి రెడ్డి, కనకదుర్గ సత్య నారాయణ, ఈనాయతుల్లా షరీఫ్, మెడికల్ ఆఫీసర్ మధుసూదనాచారి, ప్రముఖ కంటి వైద్యనిపుణురాలు గ్రీష్మ బిందు, నాగే నాయక్, మధుసూదన్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ద్రవిడ వర్శిటీలో పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను వివిధ విభాగాల్లో పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. యుజిసి - నెట్ - జేఆర్ఎఫ్ యుజిసి - నెట్, యుజిసి - సిఎస్ఐఆర్ నెట్ గేట్ సీఈఈడి రీసెర్చ్ ఫెలోషిప్ అర్హత సాధించిన అభ్యర్థులు, జాతీయస్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులు పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 21వ తేదీలోపు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులను సమర్పించాలని కోరారు. వివరాలకు వర్శిటీ డీన్ అకడమిక్ అఫైర్స్ కార్యాలయం లేదా వర్శిటీ వెబ్ సైట్ www.dravidianuniversity.ac.inలో సంప్రదించవచ్చని తెలిపారు.

చోరీకి గురవుతున్న స్టార్టర్లు, మోటార్లు

ప్రజాశక్తి- వెదురుకుప్పం :మండలంలోని తిరుమలయ్యపల్లి పంచాయతీ గుర్రంవారి కండ్రిగ గ్రామానికి సమీపంలో ఉన్న జగనన్న కాలనీకు నీటి సదుపాయం కొరకు రెండు సంవత్సరాలు క్రితం దాచెరువులో బోరు వేసి స్టార్టర్, విద్యుత్తు కేబులు బిగించడం జరిగింది. అయితే ఇప్పటికే ఇక్కడ దాదాపు రెండు సార్లు దొంగలు స్టార్టర్, మోటార్ వైర్లు చోరీ చేశారు. గురువారం తెల్లవారుజామున మరోసారి విద్యుత్ మోటార్ల కేబుల్ వైర్లును, స్టార్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఇక్కడ తరుచుగా దొంగతనం జరుగుతుండటంతో తిరుమలయ్యపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ మణి రెడ్డి అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అధికారులు, పంచాయతీ ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని కేసు నమోదు చేసి, దొంగలను పట్టుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చొరవ తీసుకోవాలని, అక్కడ విద్యుత్ లైట్లు, దఢమైన స్టార్టర్ బాక్స్ ఏర్పాటు చేసి నీరు అందించాలని గ్రామస్తులు కోరారు.

ఇద్దరు ద్విచక్రవాహన దొంగలు అరెస్టు

23 వాహనాలు స్వాధీనం



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరుకి చెందిన జమిని, శ్రీను అనే ఇద్దరు ద్విచక్రవాహన దొంగలను అరెస్టుచేసి వీరి వద్ద నుండీ రూ.40లక్షల విలువ చేసే 23 ద్విచక్రవాహనాలను చిత్తూరు టూ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చిత్తూరు టూ టౌన్ సిఐ మద్దాచారి రాజు, వారి సిబ్బంది కలసి ఈ కేసులను చేదించుటకు మోటార్ సైకిళ్ళ దొంగలను పట్టుకొనుటకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు చేపట్టారు. గురువారం చిత్తూరు-పలమనేరు రోడ్డులోని ఇరువారం క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా అక్కడ ఈ కేసులకు సంబంధించిన ఇద్దరు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు.

సమస్యలను పరిష్కరించాలని చైర్మన్‌కు వినతి



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు జి.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మొగసాల రెడ్డమ్మ కష్ణమూర్తిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంపుదల చేయాలని, రోజువారి వేతనాలతో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగుల వలె సహకార బ్యాంకు ఉద్యోగులకు కూడా పెన్షన్ సదుపాయం కల్పించాలని వినతిలో వారు కోరారు.